
# విధి నడిపించే జీవితం



జీవితాన్ని విధి నడిపించుకు వెళ్తుందంటే — సుందరి కథ అవునంటుంది. కర్మ సిద్ధాంతంపై నమ్మకంలేని వాళ్ళు సుంధరి నేమంటారో తెలీదుగాని నా మటుకు నేను వివేకపతిగారు అన్నదే అంటాను.

M. Sc. మొదటి తరగతిలో పాసయి, ఎవ్వరి చేతా వేలెత్తి చూపించుకోకుండా యూనివర్సిటీ దాటిందంటే మాటలేమీ కాదు—సుందరిని బాగా తెలిసినవాళ్లందరూ ఆవిడ దేవతలాంటి దంటారు.

కూతురిని అంత చదువు చదివించటం ఇష్టంలేకపోయినా కొడుకూ, భర్తా, ఇరువైపులా పోరుపెడితే ఒప్పుకుంది కాంతమ్మ. ఆవిడ భయం ఆవిడది -- చదువు పూర్తయిన తరువాత ఎక్కడ

హరిబాబు

ద్యోగం చేస్తా నంటుందోనని. పైగా ంతకు పై చదువు చదివిన వాడినే అల్లుడిగా తేవాలి. పోనీ కట్నం వగైరాలు తగ్గుతాయని నమ్మకం ఏమిటి! తన కొడుకు చదువుకు ఎంత ఖర్చయిందని చూస్తాడుగాని, వచ్చే అమ్మాయి ఏం చదివిందని ఆలోచించడుగా 'పెయ్యంకుడు

ఇంటికి రాగానే తల్లిముందే కూతురిని అడిగాడు ''ఏం చేస్తావమ్మా'' అని వివేకపతిగారు.

''మీ ఇష్టం నాన్నా!'' అన్నది సుందరి.

కాంతమ్మ ఇక ఆగలేకపోయింది—''ఇరవై యేళ్ళు నిండిన కూతుర్ని ఇంట వుంచుకున్నారని ఊరూ నాడూ అనుకుంటుంటే ఇంకా ఊళ్ళు యేలిస్తారా ఏమిటి—మీ రడగటం మాబాగానేవుంది'' అంటూ ప్రారంభించింది.

వివేకపతిగారు పెద్ద ప్రయత్నాలేమీ చెయ్యాల్సిన అవసరం రాలేదు.



ఎంత యోగ్యత వున్నా స్త్రీని – స్త్రీ లాగే ఉండమంటుంది ప్రపంచం.

పెళ్ళివారు సుందరిని చూడాలన్నారు. తన కేమీ అభ్యంతరం లేదన్నది సుందరి.

లాంఛన ప్రాయంగా అన్నీ జరిగి పోయాయి.

పెండ్లి కొడుకుకు సింద్రీ యెరువుల ఫ్యాక్టరీలో ఉద్యోగం. ఎఱ్ఱగా, చక్కగా ఉన్నాడు. పేరు ధనంజయరావు. సుందరిని చూసిన తక్షణం ఒప్పుకున్నారు పెళ్ళివారు.

చదువుకున్న వాళ్ల పెండ్లిలా కాక చాల సలక్షణంగా జరిగింది.—'ఇంత చదువుకున్నా అమ్మాయి ఎంత నిగర్వి, ఎంత అణుకువ. ఇటువంటి కోడలు దొరకడం నీలకంఠరావుగారి అదృష్టం–' అన్నారు పెండ్లికి వచ్చిన పెద్దలంతా.

నీలకంఠరావుగారు కలెక్టరు హోదాలో రిటైరయినాడు. రెండేండ్ల క్రితం భార్య పోయింది. ఒక్కగా నొక్క కూతురిని బావమరిది కిచ్చి పెండ్లిచేసి తాను కొడుకుతో వుంటున్నాడు. తనకు పెన్షను వస్తుంది. ధనంజయుడికి నాలుగు వందల పైగా వస్తుంది కూతురు అత్తవారింటికి వెళ్ళినదగ్గర నుండి ధనంజయుడికి తగిన భార్యను వెతకాలనే పట్టుదలతో వున్నాడు. ఎంతగానో తిరిగి సుందరిని ఏరి తెచ్చాడు. వాళ్ళ జీవితం మూడు పూవులు ఆరు కాయలుగా వుంటే చూస్తూ గడపా వాళ్ళతోనే వుండి పోయాడు.

దాంపత్య జీవితం ఒకళ్ళ నొకళ్ల అర్థం చేసుకోవడములోనే వుంది. మనసు మనసు యేకమవ్వటమంటే ఒకరి కోసం ఒకరు త్యాగం చేసుకోవటమే కాదు, ఒకరి బాధలను మరొకరు, ఒకరి అవసరాలను మరొకరు సహనంతో అర్థం చేసుకోవాలి.

ధనంజయుడి నర్థం చేసుకోవాలంటే సుందరికి కష్టమే ననిపించింది. అతడి ఆశయాలు మనసులోనే దాగి వుండేవి. ఏ బాధనైనా లోలోపల దాచిపెట్టుకునే వాడు. గ్రుచ్చిగ్రుచ్చి అడుగుతే కాని పైకి చెప్పేవాడు కాడు. తల్లి పెంచిన తీరు నర్థం చేసుకోవడానికి కొంతకాల మిలానే జరగాలనుకున్నది.

ఆరు నెలల సంసారం చక్కగా నడచిపోయింది. ప్రొద్దుటే తొమ్మిదింటికి పోయే ముందు భోజనంచేసి, మధ్యాహ్నానికి టిఫెన్ తీసుకు పోయేవాడు. సాయంత్రం నాలుగు తరువాత వచ్చేవాడు. ప్రొద్దుటా, సాయంత్రం వంట పనిలో మునిగి కనబడేది సుందరి. భోజనాల పని ముగించుకొనే సరికి రాత్రి తొమ్మిది దాటేది.

సుందరి ఇంత పనీ తానొక్కతీ చేసుకుంటుందని జాలిపడేవాడుకాడు ధనంజయుడు. పైగా అతడికి వెగటుగా తోచేది.

ఒకొకప్పుడు అలా వెగటుగా -గా స్తున్నప్పుడు "—ఏం-ఇవాళ అలా గున్నారు," అనడిగేది

ధనంజయుడు సమాధాన మీయకుండా ముఖ మటు త్రిప్పుకొనేవాడు.

"నేనేమైనా తప్పుచేసానా!" మెల్లగా -జం తాకుతూ అడిగిం దొకసారి

ఆమెవంక తీవ్రంగా చూస్తూ, "నాతో చనువుగా వుండవేం!" అన్నాడు.

"అంటే!"

"నాకు దగ్గరగా వచ్చినట్లే కన బడవు" —అన్నాడు

ఒక్క క్షణ మాగి "ఇంకా ఎంత దగ్గ రగా వుండనండీ, మామగారి యెదుట" అన్నది సుందరి

ధనంజయుడు అప్పటికి మాట్లాడ లేదు. మూతి బిగించుకొని సమాధానం విననట్లే వున్నాడు.

ఇది జరిగిన కొంత కాలానికి ఒక సాయంత్రం ధనంజయుడు సుందరిని తనతో షికారుకు రమన్నాడు.

"ఇంట్లో వంట—" అన్నది.

"తరువాత. అలా గాలిలో తిరిగి వద్దాం వచ్చి చెయ్యొచ్చు."

సుందరి సమాధానం ఇవ్వకుండా అలానే నిలబడింది.

"ఎందుకు ఆలోచిస్తున్నావు?" అన్నాడు.

"ఏంలేదు. మామయ్యగారికి ఏడు గంటలకల్లా జావకాసి ఇవ్వాలి. ఆలశ్యమైతే వారు ఏమన్నా అనుకుంటారేమో" అన్నది సంశయిస్తూ.

విసుగ్గా ధనంజయుడు లేచి వెళ్ళి పోయాడు. రాత్రి చాల సేపటివరకు రాలేదు అతడికోసం వంటింటి గుమ్మం లో కూర్చుండి నిద్రపోయింది. ఎప్పుడు వచ్చాడో ధనంజయుడు వచ్చి అభోజ నంగా నిద్ర పోయాడు.

ప్రొద్దుట నీలకంఠరావు కొడుకును పిలిచి "ఏంరా ధనంజయా! రాత్రి అంత ప్రొద్దుపోయి వచ్చావు. అమ్మాయి కూడ నీకోసం భోజనం చెయ్యకుండా కూర్చుంది గామోల్ను.," అన్నారు.

ధనంజయుడు తండ్రి ఎదుట ఎప్పుడూ గట్టిగా మాట్లాడలేదు. ఇప్పుడూ ఏమీ వెంటనే అనలేకపోయాడు నాల్గు అడుగులేసి ఇటు చూడకుండానే బెరుగ్గా- "సుందరి నాతో షికారుకు రావడం మీకు ఇష్టం లేదా?" అన్నాడు తిరిగి సమాధానం కోసం కూడ వుండకుండా రివ్వున వెళ్ళిపోయాడు.

నీలకంఠరావుగారు నివ్వెరపోయారు.

మధ్యాహ్నం భోజనం దగ్గర కూర్చున్న నీలకంఠరావుగారు కోడల్ని అడిగారు-"అమ్మా నిన్ను నేను షికారుకు వెళ్లవద్దన్నానా?" అని.

సుందరికి అర్థమయింది—? "మీకు జావ కాయటానికి ఆలశ్యమవుతుందని నేనే రాలేనన్నానండి" అన్నది.

ఆయనేమీ అనలేదు. ఆకలి లేదంటూ అతి కొద్దిగా తిని లేచి వెళ్ళారు.

ఆనాటి సాయంత్రం ధనంజయుడు ఇంటికి రాగానే టీ ఇచ్చి —"పదండి అలా తిరిగి వద్దాము" అన్నది సుందరి.

"ఏం_ఎందుకు ! ఆయన వెళ్లమని సెలవిచ్చారా !" అన్నాడు.

"అదేంకాదు నేను రావడం మీకు ఇష్టంగా— పదండి. వెళ్దాం," అన్నది.

మొదట వద్దని తరువాత బయలు దేరాడు. కాలనీ దాటుతుండగా సుందరి, "చూడండి మనం ఇలా బయలుదేరి వెళ్తుంటే ఎంతమంది ఆశ్చర్యంగా చూస్తున్నారో! వాళ్లంతా మీ స్నేహితులే. ఇంట్లోనే వున్నారు !" అన్నది.

ధనంజయుడు కోపంతో భగ్గుమన్నాడు. —"మరి ఇష్టం లేకపోతే ఎందు కొచ్చావు ? వెళ్దామని దయ చూపావేం నామీద ! వీళ్లు చూస్తున్నారంటున్నావు. వాళ్ళందరూ కల్చర్ లేని అనాగరికు లనుకున్నావేం! అది నీగర్వం_ చదువు కున్నానని నీ మిడిసిపాటు. రావాలని లేని దానివి ఎందుకొచ్చావు ? ఇంటిదగ్గరే ఆ ముసలాయనకు సేవ చేస్తుండక పోయావా !" అన్నాడు. అతడి స్వరం ప్రతిమాటకు స్థాయి పెరిగింది. రోడ్డు అని ఆలోచించకుండా గట్టిగా అరి చాడు. అటు పోతున్న ఇద్దరు తెలు! వాళ్లు ఆశ్చర్యంగా ఆగి వింటున్నారు.

సుందరికి సిగ్గుతో చచ్చినట్లనిపించింది. కట్టలు తెంచుకొచ్చే దుఃఖాన్నంతా శ్వాసబంధించి ఆపుకొని ఇంటికి గబగబా వచ్చిపడింది.

నీలకంఠరావుగారు కొడుకునుగాని, కోడల్నిగాని ఏం జరిగిందని అడగలేదు. తనకు కాసివుంచిన జావను వెతుక్కొని త్రాగి పడుకున్నారు.

సుందరి అలానే ఏడ్చి ఏడ్చి పడుకున్నది. ధనంజయుడు ఆ రాత్రి పిశాంచంలా మేలుకొని గ్రుడ్లంత చేసుకొని సుందరిని చూస్తూ కూర్చున్నాడు.

మరో పక్షంరోజులు ధనంజయుడు ఇటు తండ్రితోగాని సుందరితోగాని మాట్లాడలేదు. సుందరి వచ్చి పలకరిస్తే ముక్తసరిగా – 'అవును, కాదు, ఊఁ, వద్దు' – అనేవాడు.

అకస్మాత్తుగా ఏం బుద్ధిపుట్టిందో ఒక రోజు ఒక బ్రాహ్మణావిడను వెంట బెట్టుక వచ్చాడు. 'ఇవాళ నుండి ఈవిడే వండుతుంది' – అన్నాడు. నీలకంఠరావుగారు ఏమీ అనలేదు.

"నేనుండగా ఆవిడెందుకు? ఇప్పుడు నాకేం బరువుగా ఉందని ?'' అన్నది సుందరి.

---

## సినిమా క్విజ్ - జవాబులు

1. టైగర్ రాముడు 2. అగ్గి రాముడు 3. టాక్సీ రాముడు
4. బికారి రాముడు 5. శభాష్ రాముడు

కోపంగా ఆవిడవంక చూసి— "నువ్వ ని చేయడం నాకు ఇష్టంలేదు. నోరు మూసుకో—నీకేం ?'' అన్నాడు.


వంటావిడ చెయ్యాల్సిన పనులు తానే చెప్పుకు పోతున్నాడు— "అదుగో వారికి కాఫీ, నాకు, సుందరికీ మామూలు కాఫీ. నాకు తొమ్మిదింటి లోపున భోజనం, వారికి పన్నెండింటికి, సుందరికి తన ఇష్టం వచ్చినప్పుడు తింటుంది. మధ్యాహ్నం కోసం టిఫెన్ ప్రొద్దుటే నాకు చేసి ఇవ్వాలి. అదే దాచి సాయంత్రం వారికి పెట్టొచ్చు. సాయంత్రం నాకు టీ. అందరికీ ఇవ్వాలి లే. రాత్రి మాకు భోజనం. వారికి జావకాసి ఇవ్వాలి'' ఇలా చదువుకు పోతున్నాడు.

వంటావిడ అంతా విని — ''అంత ఎందుకండీ. నేను వీరి నడిగి చేసుకుంటాను పనులన్నీ'' అన్నది.

"అదేం పనికిరాదు. మధ్యన వాళ్ళెవరూ చెప్పక్కర్లేదు. నేను చెప్పినట్లే చెయ్యాలి. నేను సంపాదిస్తున్నా — నేను డబ్బుఇస్తాను.'' అన్నాడు.

వంటావిడ ధనంజయుడి తత్త్వాన్ని ఇట్టే పట్టేసింది

ఆవిడ భోజనం నాలుగురోజుల్లో ఎలా గుంటుందో తెలుసుకున్నాడు. ఇంటికి రాగానే వంటావిడ టీ ఇచ్చేప్పుడు సుందరి దగ్గరలేకపోతే ఆవిడ నడిగేవాడు— ''మా నాన్నగారు ఏమన్నారా? సుందరి ఎటువంటి దంటావు?'' అని.



''ఏమండోయ్ చూశారా చూశారా పక్కింటావిడ నన్ను తిట్టి పోస్తున్నదంటా''
"అమ్మో బాబోయ్. నాకు ఆవిడంటే మరీ భయం.''

ఆవిడ సమాధానం అతి నాజూగ్గా చెప్పి తప్పించుకొనేది. ''మీ నాన్నగారికేమండీ చేసిందల్లా తింటారు. మీ ఆవిడ అంత చదువుకున్న దనుకోలేదు నేను—'' అని.

ఇలా అన్నప్పుడల్లా ధనంజయుడు పాతాళానికి క్రుంగి పోయేవాడు. భయంగా, బాధగా వంటావిడ వైపు చూసేవాడు. ఆవిడ అటుతిరిగి నవ్వుకొనేది.

ఎంత త్వరగా వంటావిడను కుదిర్చాడో అంత త్వరగా ఆవిడను తీసివేయా లనిపించింధి. నెల తిరక్కుండానే ఆ నెల జీతం చేతిలో పెట్టి పొమ్మన్నాడు.

"ఎందుకలా నన్ను పొమ్మంటున్నారు ?" అని అడిగిం దావిడ.

"నా ఇష్టం. నీకు నెల జీతం ఇచ్చానుగా. నీ వంట ఏడిచినట్లుంది. తినలేక చస్తున్నాను," అన్నాడు ధనంజయుడు కోపంగా.

"ఏం — ఏరోజు నావంట బాగా లేదు? నేను పన్నెండొందలు తెచ్చుకునే దొరల దగ్గర పనిచేసాను వాళ్ళెవరూ అనలేదు గానీ మీకే నచ్చలేదా నావంట? ఏదో తెలుగువారు కదాని మీ దగ్గర చేయటానికి వస్తే..." అంటూ నిలదీసి అడిగింది

ధనంజయుడు ఆవిడ కేం సమాధానమియ్యాలో తోచక— "వాళ్ళెవళ్ళతోనో పోల్చుతున్నావు. నేనేం తక్కువ సంపాదిస్తున్నా ననుకున్నావా?" అన్నాడు.

"ఆ,–సంపాదిస్తున్నారు నా ఇళ్ళమీద వచ్చే అద్దె అంత సంపాదిస్తున్నారులే గొప్పగా — అయినా నెలజీతం పూర్తిగా ఇచ్చానంటున్నారు. మీ ముష్టి డబ్బు ఎక్కువ తినేదాన ననుకున్నారా? ఇదిగో ఇరవై రోజులకీ ఇరవై. ఈ పదీ తీసుకోండి. పైన చేసిన రెండురోజుల డబ్బు మీ ఆవిడ నాకు అవీ ఇవీ అందించిన దానికి సరిపోతుంది లెండి"— అని పది రూపాయలనోటు అక్కడ పడేసి వెళ్ళి గుమ్మంలో ఆగి— "ఏమండోయ్. ఒక చిన్న విషయం. మరొకత్తి నెవతినైనా కుదుర్చుకున్నా, నన్ను అడిగినట్లు అడగకండి మీ గొప్పతనం బయటపడుతుంది," అంటూ వెళ్ళిపోయింది.

ధనంజయుడు వణికి పోయాడు అటు తండ్రీ, భార్యా వింటూవున్నారు. వాళ్ళు ఏమనుకున్నారో! తల తీసి ఎక్కడో విసిరి వేయబడుతున్న ట్లనిపించింది ఉద్వేగం వస్తున్న ఉచ్ఛ్వాస నిశ్వాసల నరికట్టాలనుకున్నా వీలులేకుండా వుంది అతడికి.

సుందరి ప్రక్కగా వచ్చి నిలబడింది. ఒక్కసారి భార్యవంక తిరిగి కోపంగా ఇల్లు ఎగిరిపోయేటట్లు "మీరంతా బొమ్మల్లా నిలబడి చూస్తున్నారు గాని దానిని ఒక్క మాటన్నా అన్నారా?" అన్నాడు.

నీలకంఠరావుగారు కల్పించుకోక తప్పిందికాదు. "మే మేమంటాముర! దానిని తెచ్చేప్పుడు మాతో ఒక్క మాటైనా అన్నావా? తెచ్చావు తెచ్చినట్లే పంపించావు," అన్నారు.

తండ్రి వంక అరక్షణం చూసి బయటకు వెళ్ళిపోయాడు. ధనంజయుడు వెళ్ళగానే సుందరి వంట ప్రారంభించింది.

మధ్యాహ్నం ధనంజయుడు రెండు కారియర్లు పట్టించు కొచ్చాడు. సుందరి వంట చేసిందని తెలియగానే నోటికి

చ్చినట్టల్లా తిట్టాడు. ఆవిడ చేసిన వంట ళాల నన్నింటినీ బయట బజారులోపోసి వచ్చాడు. సుందరి బాధను, దుఃఖాన్ని గుండెలోనే దాచుకుంది.

మరి రెండు రోజుల్లో సుందరిని అడిగాడు— "వంటపని లేదుకదా! ఇంట్లో నువ్వు ఏంచేస్తుంటావు?" అని.

"ఏం చేస్తుంటాను. ఊరికే కూర్చుంటాను. లేదా మీ పుస్తకాలు తీసి కెమిస్ట్రీ మళ్లీ చదివి నట్టుంటుది కదాని మళ్లీ చవుతుంటాను".

"ఏం అలా చదువుకుంటూ కూర్చోక పోతే నాన్నతో మాట్లాడుకోవచ్చుగా".

"వారు మాత్రం ఏంమాట్లాడుతారు? కాఫీ త్రాగి చదువుకుంటూ కూర్చుంటారు. మధ్యాహ్నం భోజనం చేసి నిద్రపోతారు. సాయంత్రం టిఫెన్ తిని పేపరు వస్తే చూస్తూ కూర్చుంటారు," అన్నది.

"అయితే అసలు నీతోమాట్లాడరా?" అన్నాడు.

"ఏదన్నా నేనుగా పలకరిస్తే, పేపరులో ఏవన్నా వింతలు కనబడితే మాట్లాడుతారు," అని "నన్నెందుకు మీరిలా అడుగుతున్నారివాళ?" అన్నది.

అప్పటి వరకు ఎంతో సౌమ్యంగా వున్న ధనంజయుడు సుందరిని కోపంగా తీక్షణంగా చూస్తూ, "ఏం అడగకూడదా? ఎందుకు నన్ను నుమానిస్తావు?" అన్నాడు.

సుందరి నిరుత్తరయై కూర్చుంది.

ఒకరోజు సుందరిని పిలిచి "ఉద్యో చేస్తావా?" అడిగాడు ధనంజయుడ

"నేనా? ఎందుకూ?" అన్న ఆశ్చర్యంగా.

"ఎందుకేమిటి! నాకెంతవస్తుంద నువ్వూ సంపాదించ వచ్చునుగా. రీసెr లాబ్‌లో అసిస్టెంట్‌గా—ఎందరు ఆడవా చెయ్యడంలేదు. నీపేరున అప్లికేషనుకూ వేసాను. ఫస్టులో వచ్చావుగా, తప్ప దొరుకుతుంది," అన్నాడు

"మామగారిని అడగకుండా, అన్నది సంశయిస్తూ.

"ఎందుకు?—నేనొప్పుకుంటే చాలదా నేనిప్పుడే చెబుతాను, నాఇష్టమైంది కనుక ఉద్యోగం చేస్తుందని," అని నీలకంఠ రావుగారి గదిలోకి వెళ్ళాడు.

ఆయన పడక కుర్చీలో కళ్ళు మూసుకు కూర్చుని వున్నారు. ధనంజయుడు ఆయన్ని ఎలా పలుకరించాలో తెలీక రెండు మూడు సార్లు వెనుతిరిగి నిలద్రొక్కుకున్నాడు. ఒకసారి పొడిగా దగ్గాడు. నీలకంఠరావుగారు కళ్ళువిప్పి కొడుకును ప్రశ్నార్థకంగా చూసారు.

"సుందరి ఉద్యోగం చేస్తుంది— మా లాబ్‌లో రీసెర్చి డిపార్టుమెంట్," అన్నాడు నెమ్మదిగా.

"సరే—" అన్నారు నీలకంఠరావు గారు.

ఉద్యోగం సులభంగానే లభ్యమయింది. కానీ ఒక పేచీ వచ్చింది. ఇద్దరి ఆఫీసు టైమింగులూ కలవలేదు. ధనంజయుడు తొమ్మిదిన్నర నుండి నాలుగున్నరదాక పని చేయాలి. సుందరి పదిన్నర నుండి ఐదున్నర వరకు చేయాలి. ఇదీ కాక ఇద్దరూ వేర్వేరు శాఖలు.

హోటల్ తిండి పడక నీలకంఠరావు గారికి, ధనంజయుడికీ ఆరోగ్యం పాడయితే ధనంజయుడే సుందరిని తిరిగి వంట చేయమన్నాడు.

ప్రొద్దుట వంట—టిఫెన్ చేసి భర్తకు భోజనంపెట్టి పంపాలి. తాను వెళ్ళితే ఆయన పెట్టుకు తినలేడని మామగారికి భోజనంపెట్టి తాను తింటుంది. ధనంజయుడి కోసం చేసే టిఫెనే కొద్దిగా ఎక్కువచేసి మధ్యాహ్నం మామగారి కోసం వారి గదిలో మంచినీళ్ళతో సహా వుంచి తానింత పట్టుకొని ఆదరా బాదరాగా బయలుదేరి ఆఫీసు చేరుకొనేది

ఈ దినచర్యతో ఉద్యోగం రెండు నెలలు నడచేసరికి కష్టమయింది వేళ కాని వేళలో భోజనంతో నీలకంఠరావు గారికి, సుందరికి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నది నీలకంఠరావుగారికి పది రోజులు జ్వరం రావడంతో సుందరి ఆఫీసుకు శెలవు పెట్టింది. ఈ శెలవులు అంతమయ్యే సరికి తనకు వంట్లో బాగా లేక ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది.

ధనంజయుడు ఏమీ అనలేక పోయాడు. ఇదంతా అతడికి చెప్పి జరిగినట్లున్నా ఏదీ తనకు సంబంధించకుండా జరుగుతుందని వ్యధపడ జొచ్చాడు ధనంజయుడు.

సుందరి రాజీనామా ఇవ్వడంలో ఏదో గూఢార్థ ముందనుకున్నాడు—తనను సాధించటానికే ఇలా చేసింది. కాకపోతే ఈ జ్వరాలూ ఈ అస్వస్థతలు ఏమిటి !— అనే ఆలోచనే ఎప్పుడూ వేధించసాగింది.

ఈ ఆలోచనను ఒక నెల రోజులకన్నా ఎక్కువ పట్టివుంచలేకపోయాడు. ఏదో అదునుకోసం వేచివున్న వాడిలా సుందరి దగ్గరకు చేరగానే గట్టిగా రెండు భుజాలు పట్టుకొని—''సుందరీ ! నిజం చెప్పు—నా మీద కోపంతో కదూ నువ్వు ఉద్యోగం మానివేశావు? నన్ను ఏడిపించాలనే కదూ...నిజం చెప్పు...నిజం చెప్పు..." అంటూ ఆవేశంతో అరవసాగాడు

సుందరి ముఖం రెండు చేతులతో కప్పుకొని—''ఏమిటిదంతా—నన్నెందుకు బాధిస్తున్నారు? ఎందుకిలా వేధిస్తున్నారు?'' అన్నది ఏడుస్తూ.

సుందరి సమాధానం చెప్పకపోయే సరికి ధనంజయుడి కోపం పదింతలయింది. ముఖంమీద కప్పుకున్న చేతులు లాగివేసి సాచి ఒక్కటి కొట్టాడు. సుందరి కెవ్వున కేకతో కూలిపోయింది.

సుందరి కేకకు నీలకంఠరావుగారు లోపలికి పరుగెత్తుకొచ్చారు. నేలమీద

ూర్ఛపడివున్న సుందరివైపు గ్రుడ్లంత చేసుకు చూస్తున్నాడు ధనంజయుడు.

"ఏమిటలా చూస్తున్నావు! పోయి డాక్టరును పిలుచుకురా," అన్నారు కోడలి ముందు కూర్చుంటూ.

ధనంజయుడు డాక్టరు కోసం వెళ్ళనా వద్దాని సంశయిస్తున్నట్లు వెళ్ళాడు.

కోడలు ముఖంపై నీళ్ళు చల్లి తువ్వాలుతో తుడిచారు. ఆమెకు శ్వాసమాత్రం ఆడుతుంది."అమ్మా...సుందరీ" అంటూ రెండు మూడుసార్లు పిలిచారు. ప్రతి పిలుపుకు మాట బిగిసుకు పోయినట్లనిపించి దాయనకు.

ఇంటి దగ్గర్లో వున్నా అరగంట పట్టింది డాక్టరు రావటానికి. డాక్టరు ఏవో వాసనలు చూపి ఒక ఇంజెక్షను ఇచ్చాడు. మెల్లగా ముగ్గురూ కలసి ఆవిడను మంచంమీద పడుకోబెట్టారు.

డాక్టరు ఆమె చెంపచూసి—"ఈ ఇంటికి ఈమె ఒక్కతే కాబోలు ఆడదిక్కు. ఆవిడను కూడా కొట్టి చంపుదామనుకుంటున్నారా! మొన్నదాకా జబ్బులో వుండి తేరుకున్నావిడ,అంత బలహీనంగా వున్నదే. కొట్టేప్పుడన్నా ఆలోచనలోకి రాలేదు— ఆవిడ ఆడది, నేను మగవాడినని. నేను ఇలా అంటున్నానని కోపం వద్దు. మీవద్దవున్న చనువుబట్టి అంటున్నాను. ఏదో తప్పు చేసిందే అనుకోండి. చచ్చేలా కొట్టాలా! అందరూ బాగా చదువుకున్న వాళ్ళేగా! ఆవిడ చచ్చి



డాక్టరు : ఒసేయ్ నా బ్యాగ్ తొందరగా ఇలా అందుకో. ఇతనెవరో పాపం "నువ్వు రాందే ఇక బ్రతకలేను" అని ఫోను చేస్తున్నాడు.

భార్య : అయ్యో ఖర్మ! అది మన అమ్మాయి కోసమండీ.

---

పోతే ఏం చేసేవాళ్ళు? ఎంత రభస అయ్యేది! తొందర పడ్డారేగాని దాని పర్యవసానం ఎలాగుంటుందని ఆలోచించకపోతే ఎలా?" అన్నాడు.

తండ్రీకొడుకులిద్దరూ మాట్లాడలేదు. డాక్టరు అంటున్న ప్రతిమాటనూ బాధగా మ్రింగుతున్నారు. డాక్టరు నీలకంఠరావు గారిమీద చెయ్యివేసి "భయం ఇలా కొడితే వస్తుందనుకోను. అది మనసులో పుట్టాలి. కోపం అవధులు దాటివస్తే ప్రకటించేయడమే? దాని ఫలితాలుకూడ అనుభవించాల్సి వస్తుంది—'' అని వెళ్ళిపోయాడు.

డాక్టరు వెళ్ళగానే నీలకంఠరావుగారు రుద్ధకంఠంతో ''ధనంజయా! నువ్వు ఇంత పశువుగా ప్రవర్తిస్తా వనుకోలేదు. ఈ మధ్య ఎందుకో అమ్మాయిని ఇలా వ్యధపెడుతున్నావు. నీకిష్టంలేకపోతే ఆవిడను పుట్టింటికి పొమ్మనుగాని ఇలా చంపకు. పరాయివాళ్ళ పిల్లను మనం తెచ్చుకున్నాము. ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి! అయినా ఇలా ఎందుకు కొట్టావు'' అన్నారు.

ధనంజయుడికి అటు డాక్టరు ఇటు తండ్రిమాటలూ తనని దోషిగా చూపెడు తున్నట్లనిపించాయి ఒక్కసారిగా రోషం త్రవ్వి పోసింది. ఏదో గట్టిగా అరుద్దామని గొంతువిప్పాడు. కాని కంఠం పెగల్లేదు. ''అది నా భార్య...నా ఇష్టం.. నా ఇష్టం...'' అన్నాడు హీనస్వరంతో.

నీలకంఠరావుగారు ఆశ్చర్యపోయారు చదువుకున్నవాడు ఇలా మాట్లాడటం చాల ఆశ్చర్యమనిపించింది అర్ధంకాని చూపులతో బొంగురువోయిన కంఠంతో ''నువ్విలా తెలివితక్కువగా అంటావని అనుకోలేదు. అది నీ భార్యే...అంత మాత్రంచేత నీ ఇష్టం వచ్చినట్లు కొడతావా! నా ఇష్టం అంటున్నావు—ఇంట్లో నిన్నెవ్వరూ ఆపవద్దనేనా? ఇంకోమారు ఇలా చేయి చేసుకొంటే నేనింక ఈ ఇంట్లో వుండను. జన్మలో నీ ముఖం చూడను,'' అన్నారు.

ధనంజయుడు సమాధానం లేకుండ స్థాణువులా నిలబడిపోయాడు. సుందరికి స్పృహ వచ్చింది.

మామగారు తన దగ్గర అలా నిలబడి వుండటంతో మహాసిగ్గుతో లేవబోయింది. ఆవిడను వారిస్తూ—''వద్దమ్మా! ఉండు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకో'' అని తన గదిలోకి వెళ్ళి తనకోసం ప్లాస్కులో వున్న కాఫీ తీసుకువచ్చి ఇచ్చారు సుందరి లేచి కూర్చుంది.

''త్రాగమ్మా!'' అన్నారు.

అలానే తలవంచుకు కూర్చుంది.

''తీసుకో తల్లీ—తీసుకో'' అన్నారు తప్పంతా తాను చేసినట్లు దీనంగా.

ఈ సంఘటన తరువాత ధనంజయుడు ఏ విషయంలోనూ సుందరి ముందు కూడా చొరవగా మాట్లాడలేకపోయే వాడు

భార్యాభర్తలన్న తరువాత ఇటు వంటివివస్తాయని,సర్దుకోవాలనీ సుందరికి తెలుసు. అతడు ఎంత పిరికిగా వున్నాడో అతడికి అంత సన్నిహితంగా మెలగ జొచ్చింది.

సుందరి తనకింత దగ్గర దగ్గరగా వస్తుంటే ధనంజయుడికి తను చేసింది తప్పు కాదేమో ననిపించింది. తిరిగి మామూలు స్ధితిలోకి వచ్చాడు—ఏవో ఆలోచనలు మెలి తిరుగుతున్నాయి. సుందరి ప్రీతిగా దగ్గర చేరినప్పుడు

ఒక్కో-సారి "నిన్ను చంపివేస్తే!" అనడిగేవాడు.

"చంపండి-" అనేది నవ్వుతూ.

ఒకసారి తువాలుతీసి ఆమె మెడ చుట్టూ చుట్టాడు. సుందరి ముఖంలోకి చూసాడు.

"చంపండి" అన్నది నిర్లిప్తతతో

ఏదో ఆలోచన వచ్చినట్టు ఒక్క-క్షణం ఆగి తువాలు తీసేసాడు

"ఏం-చంపలేదు?" అనడిగింది చిరునవ్వుతో.

"నాకుతెలుసు-నిన్ను చంపుతే నేను జైలుకు పోతాను. చచ్చి నువ్వు పగ సాధించా లనుకుంటున్నావు" అన్నాడు.

సుందరి నివ్వెరబోయింది.

మరోసారి — సుందరిని దగ్గరగా తీసుకొని "సుందరీ. నువ్వే నీఅంత నీవే చచ్చిపో-లేదా నేను చచ్చిపోతానేమోనని భయం వేస్తుంది" అన్నాడు.

సుందరి సాలోచగా అతడిలోకి చూసింది. ఇంతకాలం ఇతడి మనసులో ఏదో వ్యధ పెడుతున్నది. అది ఇలా వ్యక్తం చేస్తున్నాడని అతడికి మరీ దగ్గరవుతూవచ్చింది. ఈ సాన్నిహిత్యం విపరీతానికి దారి తీసిందేమో! ఇప్పుడిలా పరిణమించిం దనుకొనేసరికి ఆవిడకు దుఃఖ మాగలేదు ధనంజయుడి నోరు మూసి "మీరిలా అనకూడదు. మనం హాయిగా పదికాలాలపాటు బ్రతకాలి మనమూ మన పిల్లలూ..." అంటూ ఏమో చెప్పబోయింది.

సుందరిని దూరంగా తోసి-"వద్దు ఏమీవద్దు...నే నీ జీవితం భరించలేను సుందరీ! నువ్వు చచ్చిపోకపోతే నేను తప్పక చచ్చిపోతాను. ఇది తప్పదు. చాల త్వరలోనే జరుగుతుంది. నేను తప్పక చచ్చిపోతాను," అన్నాడు.

సుందరికి దుఃఖం కట్టలు తెంచుకొచ్చింది. ఏడుస్తూ-"మీరలా అనకండి. మీరెందుకు బాధపడుతున్నారో చెప్పండి. నేనేమన్నా అపరాధం చేసానా! మీ మనసులో ఏ కోరికైనా దాగి ఇలా చేస్తుందా. నేనున్నాను. నాకు చెప్పండి...మీరిలా బాధపడి నా జీవితాన్ని నాశనం చేయకండి..." అంటూ అతనిమీద వాలిపోయింది

ధనంజయుడు ప్రతిమలా నిలబడిపోయాడు.—

సుందరి ఆ ఒక్క-మారే కాక చాల సార్లు అడిగింది. అలా అడిగినప్పుడల్లా ధనంజయుడు రెప్పవేయక సమాధానం చెప్పక శూన్యంలోకి చూస్తాడు.

మామగారికి ఈ విషయం చెబుతే- అనుకున్నది. ఎవరైనా డాక్టరు దగ్గరకు వెళ్దామనుకున్నది. ఏది ఎలా విషమిస్తుందోనని మాట్లాడలేదు. మార్పురాదా-చూద్దాం అనుకున్నది ఆఖరుకు.

అనుకున్నట్లే ఉన్నట్లుండి అతడిలో మార్పు కనబడింది. చాల బాగా మాట్లా

డటం—తండ్రి గదివైపు పోనివాడు వారి గదిలో కూర్చుని ప్రపంచ విషయాలు తర్కించడం మొదలెట్టాడు.

సుందరిహృదయం ఉరకలు వేసింది. కాపురపు మొదటిరోజుల్లో వుంటున్నట్లుంటున్నాడు. నెలనాళ్ళు ఎలా గడిచాయోకూడా తెలీలేదు సుందరికి. కాని ధనంజయుడు గోడమీద క్యాలండరులో అంకెను రోజూ నల్లగా చేస్తున్నాడు.

సుందరి అడిగింది—"అదేం సరదా?" అని. ధనంజయుడు నవ్వుతూ, "రోజులు ఎంత త్వరగా పరుగెడుతున్నాయో నీకు చూపడానికి" అన్నాడు.

నీలకంఠరావుగారికి కొడుకులో మార్పు చాల ఆనందం కలుగజేసింది. ఆయన ఇంతకు పూర్వం అనుకున్న ప్రయాణాలనన్నీ ఆపుకున్నారు.

ఆ మరునెల మొదటివారం సినిమా నుండి తిరిగి వస్తుంటే—"ఇంకా మూడు దినాలు సుందరీ—చాల విచిత్రమైన వార్త.. నువ్వు ఊహించలేవు. నీ ఆనందం ఊహించలేకుండా ఉన్నాను" అన్నాడు.

అతడి కంఠం ఎందుకో వణికినట్లనిపించింది. అదేమిటో చెప్పమని ఎంత బ్రతిమాలినా, బుజ్జగించినా చెప్పలేదు.

ఆ మరునాడంతా అదే ఆలోచిస్తూ కూర్చున్నది సుందరి. తన ఊహ కేమీ అందలేదు. ధనంజయుడు ఆఫీసుకెళ్లాడు.

ఆ క్రితం రాత్రి సినిమానుండి రాగా తాను నిద్రపోయింది. భర్త వ్రాసుకుంటూ కూర్చున్నాడు. పిచ్చిగీతలూ, బొమ్మలూ గీసిన రెండు మూడు కాగితాలు కనుపించాయి. రాత్రి అదే వ్రాశాడేమో ననుకుంది.

పుస్తకాల షెల్ఫు దగ్గరకు వెళ్ళగానే ఆవిడ దృష్టి బీరువా మీద పడింది. బట్టలు ఇష్టంవచ్చినట్టున్నాయి. తాను ఏనాడూ ఈమధ్య జాగ్రత్త తీసుకోలేదు.

బట్టలు మడచి పెడుతుంటె ధనంజయుడి లెటర్ పాడ్—వ్రాసిన కొన్ని కాగితాలు కనబడ్డాయి. అప్రయత్నంగా తీసి చదివింది.

భూమ్యాకాశాలు గిరగిర తిరుగుతున్నట్లనిపించాయి. రాత్రి కూర్చుని అతడు చేసిన పనేమిటో ఆవిడకు తెలిసింది — మూడు దినాలు గడువేమిటో ఆమెకు తెలిసింది. ఇంతకాలం అతని వ్యథ ఏమిటో ఇవాళ బయలైంది. జీవితంలో తానూహించనిదే కాదు, ఎవ్వరూ ఊహించరానిది జరిగింది.

తాను ఆత్మహత్య చేసుకొనేదెందుకో వ్రాసాడు. సుందరిని సర్వవిధాలా అనుమానించాడు. పవిత్రత ఎంత హీనంగా దిగజారిపోవాలో—ఏ ఊహ తలుచుకుంటే నరకంకన్నా హీనమైనగతి కలుగుతుందో ఆ ఊహలు తనలో పెంచుకున్నాడు.

నిద్రమాత్రలు వేసుకుంటున్నాననీ, అతడి మరణానంతరం సుందరి తన

ఇష్టంవచ్చినట్టు విచ్చలవిడిగా సంచరించ వచ్చుననీ,తన మరణంతో ఇంట్లో పండుగ చేసుకోమనీ, తన మరణానికి కారణాలు చూపుతూ ఆత్మహత్యా ప్రయత్నానికి పూర్వమే తన బలహీనతచేత వ్రాసి దాచుకున్న వుత్తరంతో సుందరికి ముందు వెనుకలు చీకట్లు క్రమ్మివేసాయి.

అలా ఎంత సేపు కూర్చుందో కాని ఒక నిశ్చయాని కొచ్చి బీరువా వెతికితే నిద్రమాత్రల సీసా ఒకటి దొరికింది. దాని క్రిందే డాక్టరు మామగారికి వ్రాసి ఇచ్చిన చీటీ ఉన్నది.

వెంటనే చీటీని, ధనంజయుడు వ్రాసిన ఉత్తరాన్ని చింపి బయట పారవేసి వచ్చింది. తానొక ఉత్తరం వ్రాసింది. తన ఆత్మహత్య ఎవరికీ సంబంధించింది కాదనీ, తనకే జీవితం మీద విసుగుపుట్టి చనిపోతున్నాననీ వ్రాసి గబగబా నాలుగు మాత్రలు మ్రింగింది. మరో నాలుగు మాత్రలు తీసుకొని_ఏ పాపము ఎరుగని తనను ఇంత చదువుకున్నవాడు మూఢునిలా లేనిపోని అనుమానాలతో చంపుతున్నాడనుకొనేసరికి దుఃఖం పొంగుకొచ్చింది. తండ్రి తరువాత తండ్రిలా చూసుకొనే నీలకంఠరావుగారిని తలుచుకొంటుండగానే ప్రక్కకి ఒరిగి పోయింది.

ఇలా సొమ్మసిల్లిన పది నిముషాలకు ధనంజయుడు ఆఫీసునుండి హుషారుగా వచ్చాడు.



"నేను హార్మోనియం నేర్పే టీచరునండి. మీరు సంగీతం సాధన చేస్తున్నారని విన్నాను.''
"నేను మీ కోసం కబురుపెట్టలేదే?"
"పక్క ఇళ్ళవాళ్ళందరూ కలిసి పంపారు."

నీలకంఠరావుగారు సాయంత్రం 'టీ' కోసం ఎదురుచూస్తూ పేపరు చూస్తున్నారు. ఆయన దగ్గరకువచ్చి_"ఏమండీ_ రోజూ పేపరు చూస్తుంటారుకదా, మీ పేరెప్పుడైనా వచ్చిందా దీనిలో'' అంటూ నవ్వుతూ ధనంజయుడు తన గదిలోకి వెళ్ళిపోయాడు. కొడుకు ఎప్పుడూ అలా తనతో మాట్లాడలేదు. నీలకంఠరావుగారు ఆశ్చర్యంగా కొడుకు వెళ్ళినవైపే చూస్తున్నారు.

ధనంజయుడు గదిలోకి వెళ్ళగానే టక్కున ఆగిపోయింది. 'సుందరీ' అనే చిన్న కీచుకంఠం వినబడింది. ఆ

తరువాత ఒక పెద్దనవ్వు – భరించలే నంతగా నవ్వుతున్నాడు ధనంజయుడు.

నీలకంఠరావుగారు అనుకోకుండా గదిలోకి వెళ్ళారు. సుందరి బల్లదగ్గర కుర్చీలో ఒరిగిపోయి వున్నది. సీసా చేతిలోకి తీసుకొని ఇంకా నవ్వుతూనే వున్నాడు ధనంజయుడు.

నీలకంఠరావుగారు ఒక్కకేక వేసారు. – "ధనంజయా! ఏమిటిది? సుందరి కేమయింది!"

ధనంజయుడు తిరిగి నవ్వాడు గట్టిగా. "మీ సుందరి చచ్చిపోతుంది" అన్నాడు.

సుందరి దగ్గరకు ఒక్క అంగంలో చేరుకున్నారు నీలకంఠరావుగారు. కోడల్ను అటుచూసి కొడుకు చేతిలో సీసా తీసుకొని వణకి పోయారు.

"పశువా! అమ్మాయిని చంపుతున్నావా – చూస్తావేం ఆ మంచం మీదకు తీసుకువెళ్ళు. డాక్టరును పిలువు" అంటూ కొడుకు వెళ్ళేదాకా ఆగకుండా వీధిలోకి వెఱ్ఱిగా పరుగెత్తాడు.

డాక్టరు వచ్చి సుందరిని తనకారులో హాస్పటల్‌కు తీసుక వెళ్ళాడు. ప్రేగులు శుభ్రంచేసి సురక్షిత స్థితిలోకి తెచ్చేసరికి రాత్రి పది దాటింది.

కాలనీ అంతా గప్పుమన్నది. ఆ సాయంత్రం ఇల్లు చేరుకున్న వాళ్ళంతా ధనంజయుడిని పరామర్శించటానికి వచ్చారు. ధనంజయుడు స్థాణువులా కూర్చొని ఎవరు పలకరించినా నిశితం? వారివంక చూసి తల వంచుకొనేవాడు.

ఆ రాత్రి అంతా సుందరి అలా అతి నీరసంగా మగత మగతగానే ఉండి పోయింది. ఆవిడను వెయ్యి కళ్ళతో చూస్తూ నీలకంఠరావుగారు కూర్చు న్నారు.

తెలివివచ్చి తాను చనిపోలేదనీ ప్రక్కన కూర్చున్నది మామగారనీ తెలియగానే దుఃఖం పట్టివుంచ లేకపోయింది సుందరి

ప్రొద్దుపొద్దుగా తేరుకోగానే డాక్టరు మళ్ళీ ఇవ్వాల్సిన ఇంజెక్షన్లు ఇచ్చి తనకారులోనే ఇంటికి పంపి వేసాడు వారి రిపోర్టువలనే ఒక మందు బదులు మరో మందు పొరబాటున వేసుకున్నదని చెప్పుకున్నారు.

ఇంటికొచ్చిన సుందరి దగ్గరకన్నా పోలేదు ధనంజయుడు. 'బ్రతికింది – బ్రతికింది' అనుకుంటూ రెండు మూడు మార్లు గొణుక్కున్నాడు. ప్రక్కింటి తెలుగు వాళ్ళు వచ్చి రెండు రోజులు ఆదుకున్నారు

నీలకంఠరావుగారి టెలిగ్రాముచూసి సుందరి తల్లిదండ్రులు కొడుకుతో సహా వచ్చారు. తల్లినిచూసి బావురుమన్నది సుందరి. వెంటనే వెంటబెట్టుకొని తీసుక వెళ్తామన్నారు.

మొదట సుందరి ఒప్పుకోలేదు. తాను వెళ్ళిన తరువాత ఆయన ఏ ధైర్యమన్నా

స్తారేమోనని — కాని అంత ధైర్యమే వుంటే ఇదెప్పుడో జరిగేదనుకొని తను లేకపోతేనే కొంత స్థిరపడతాడేమోనని వెళ్ళడానికి నిశ్చయించుకున్నది.

సుందరే ధనంజయుడిని పిలిపించి అందరినీ బయటకు వెళ్ళమన్నది. తన ప్రక్కనే కూర్చోమని అతడి చేతిని తన గుండెలమీద వుంచుకొని నెమ్మదిగా— "నేను చచ్చిపోయి వుంటే బాగుండేది. మీ మనసు శాంతించేది. కాని నేను బలవంతాన బ్రతికించబడ్డాను. ఇప్పుడు నాకనిపిస్తున్నది —'నేనెందుకు చావాలి? నేను ఏపాపం ఎరుగను. మీరింత చదువుకున్నారు —— ఆలోచించలేకపోయారు. నేను ఏ తప్పు చేయలేదనిపించినప్పుడే మీరు నన్ను పిలిపించుకోండి నేనెప్పుడూ మీ సేవ చేయడానికి, మీ పిలుపు వినడానికి కాచుకు కూర్చుంటాను." అన్నది.

ధనంజయుడు సుందరి వంక చూడలేక వణికిపోతూ గదిలోంచి వెళ్ళిపోయాడు. సుందరి దిండులో తలదూర్చి ఏడుస్తూ వుండిపోయింది.

సుందరి వెళ్ళగానే ఇల్లంతా పాడు పడినట్లనిపించింది. ఆ ఇంట్లో తనకు స్థానం లేదనుకొని నీలకంఠరావుగారు తీర్థయాత్రల పేరుతో బయలుదేరారు.

వెళ్తూ కొడుకును పిలిచి—— "ధనంజయా! నాకు ఒక్క కొడుకూ, ఒక్క కూతురు. కొడుకు ప్రయోజకుడయ్యాడనీ, సీతమ్మలాంటి కోడలు వచ్చిందనీ



"మన గోపాలం మరీ ఈసురోమంటున్నాడేంటి."
"ఏముందీ. మొన్న ఎలక్షన్‌లో డిపాజిట్టు కూడా రాలేదట."

అనుకున్నాను. నువ్వు పూర్తిగా మారిపోయావు. మీఅమ్మ ఉన్నప్పుడు నాకేమీ కష్ట మనిపించేది కాదు. ఆ సాధ్వి ఇంటినంతా సర్దుకొనేది, ఆవిడ పోయినప్పుడే నాతలమీద ఈ భారమంతా పెట్టిపోయింది. నీకు పెళ్ళి చేసాను. మూడేళ్లు కాలేదు. సంసారాన్నంతా కుక్కచింపిన విస్తరిలాగ చేసుకున్నావు. చూడవలసినంత కాలం నిన్ను చూసాను. చూడకూడనిది కూడ చూసాను. ఇక నిన్ను నీవే చూసుకోవాలి. నేను వెళ్తున్నాను. తిరిగి నిన్ను చూస్తానా అదృష్ట

వంతుడిని. ఉత్తరాలు వ్రాస్తుంటాను. ముసలివాడిని కాబట్టి ఎప్పుడో ఈ ప్రయాణాల్లోనే రాలిపోతానేమో. అప్పుడు ఇన్ని నీళ్లు నాకోసం వదులు. నీకు నలుగురు పిల్లలు పుట్టి వాళ్లు ఈ గుండెల మీద కూర్చొని ఆడుకో వలసింది—వాళ్లను ఈ గుండెలమీద మోయాల్సింది. గంపెడు దుఃఖాన్ని మోసుకు పోతున్నాను. ఎప్పుడైనా నీభార్యను తెచ్చుకొని కాపురం చేస్తున్నానని వింటే నాఆత్మ శాంతిస్తుంది"— అంటున్నంత సేపూ కళ్లవెంబడి నీళ్లు కారుతూనే వున్నాయి నీలకంఠరావు గారికి. ధనంజయుడు తల వంచుకు వింటున్నాడు.

ఇల్లంతా ఖాళీ—ధనంజయుడొక్కడూ ఆ ఇంట్లో వుంటున్నాడు. ఇప్పుడతడిని అడిగేవాళ్లే లేరు. అఫీసుకు వెళ్తాడు —వస్తాడు. తిన్ననాడు తింటాడు, లేని నాడు లేదు.

సుందరి వాడిన వస్తువుల నన్నింటిని ఒక దగ్గరకు చేర్చి వాటి ప్రక్కనే చాప వేసుకు పరుండి చూస్తూవుంటాడు. తండ్రి తలపుకు వచ్చినప్పుడు కొద్దిసేపు ఏడుపు వస్తుంది.

ఒంటరిగా వుండటంతో అతడి తలలో పిశాచాలు నృత్యం చేసాయి. బుద్ధిఅంతా అడుసుగా తయారైంది. దీనితో ఆఫీసుపనంతా తలక్రిందుగా చేసేవాడు.

ఎక్కడో ఎవరో మూల మాట్లాడు తుంటే ఆతడి ప్రవర్తన మరీ విచిత్రంగా వుండేది. అది తన గురించి, సుందరి గురించేనని తనలో తాను క్రొక్కిస లాడి పోయేవాడు.

హోటల్‌లో అప్పుడప్పుడూ చూసే మిత్రుడొకడు— "ఏమండీ ఇంకా మీ కుటుంబం రాలేదా'' అని అడిగాడొక సారి వాడి వంక చీల్చివేసేటట్లు చూసి భోజనం వదలి లేచి వెళ్ళాడు.

ఇతని చేష్టలు దాగి వుండలేదు. గుండెల్లో గుబులు వాసన చూసే ప్రజకు దొరికిపోయాడు. వార్తలు కంపులా వ్యాపించాయి. ప్రజలు మొదట పరోక్షంగా, తరువాత ప్రత్యక్షంగా జాలిపడ జొచ్చారు.

ఈ జాలిపడ్డ ప్రజల చూపులు భరించ లేక పోయాడు దనంజయుడు. ఉన్నట్లుండి ఊర్లోనుంచి మాయమయ్యాడు.

పుట్టింట్లో సుఖంగా వుంటుందని సుందరిని తీసుక వచ్చినా, ఆరోగ్యంచెడి ఎప్పుడూ ధనంజయుడిమీద ధ్యాసతోనే సతమతమయ్యేది. చాల తెలివి తక్కువగా వదలి వచ్చాసా ననుకునేది.

ఆరు నెలలు ఎలా గడిచాయో ఇంటిల్లి పాదికీ తెలియక పోవచ్చునేమోగాని సుందరి మనసులో కాలం మెదలుతూనే ఉన్నది.

ఎండ ముమ్మరంగా కాస్తుందారోజు. పైన వేడికి నోరుతడి ఆరిపోతూవున్నది.

యటేకాదు మనసులోకూడ. పొగలు
గుతుంటే సుందరి వీధి గుమ్మంలో లబడి ప్రొద్దుట వెళ్ళిన తండ్రికోసం స్తుంది. అరుగుమీద ఎవరో పడుకొని న్నది ఆవిడా చూడలేదు.

వివేకపతిగారు గుమ్మంలోకి వస్తూ ఎవరమ్మా—అరుగుమీద" అన్నారు.

"ఏమో నేను చూడలేదు నాన్నా!" అన్నది.

కొడుకును పిలిచి "బిచ్చగాడిలా వున్నాడు—పొమ్మను. ఇక్కడెందుకు—కాలం మంచిదికాదు" అన్నారు.

"పాపం! కొద్దిగా అన్నంవేసి పంపుదాం నాన్నా" అన్నది సుందరి

సరేనన్నట్లు వివేకపతిగారు తన గదిలోకి వెళ్ళిపోయారు.

సుందరి ఇంత అన్నం పళ్ళెంలో వేసుకొని వీధిలోకి వచ్చింది. అరుగుమీద మనిషి లేచికూర్చున్నాడు. సుందరి ఆ మనిషిని జాగ్రత్తగా చూసి కెవ్వన కేక వేసింది.

వివేకపతిగారు పరుగెత్తుకొచ్చారు. వణికిపోతున్నది సుందరి. అరుగుమీద మనిషి గుబురు గడ్డంతో, లోతుకుపోయిన కండ్లతో గుర్తించటానికి కష్టంగా వునాడ్ను—**ధనంజయుడు.**

వివేకపతిగారిని చూసి—"నాభార్యను పంపండి—నేనేం చేస్తే మీకెందుకూ? అది అక్కర్లేదంటే నేనేపోతాను," అన్నాడు నీరసంగా హీన స్వరంతో.




ఒకరు: ఏమండీ మీ షాపు బోర్డు మీద "నచ్చకపోతే సొమ్ము వాపస్" అని వ్రాశారే.. నాకు ఇందాక తీసుకువెళ్ళిన హెయిరాయిల్ నచ్చలేదు. నా డబ్బు వాపస్ చేయండి.

షాపువాడు: రైటేనండీ.... మీ సొమ్ము మాకు "నచ్చకపోతే వాపస్" అని మా ఉద్దేశ్యం. మీ రిచ్చిన డబ్బు మాకు బాగా నచ్చింది లెండి. అన్నీ మారే డబ్బులే.

---

వివేకపతిగారు కొడుకు సాయంతో ధనంజయుడిని పట్టుకొని ఇంట్లోకి తీసుకువచ్చారు.

"నీకేమన్నా పిచ్చా! మే మేమన్నా సుందరిని పంపమన్నామా?" అన్నారు వివేకపతిగారు.

"పిచ్చా" అనగానే చళ్ళున కొట్టినట్లు చూసాడు ధనంజయుడు. వెంటనే

పట్టుకున్న వాళ్ళను విదిల్చి ఎదురుగా — దుఃఖాన్నంతటినీ పెదాలు కొరికి ఆపుకుంటున్న సుందరివైపు వెళ్ళి—"ఇదిగో— ఇదే, దీనివల్లే ఇలాగయ్యాను. దీనిని బ్రతకనివ్వను" అంటూ కంఠం పుచ్చుకొని నిలబడలేక కూర్చుండిపోయాడు. సుందరి కాంతమ్మలు గొల్లుమన్నారు

డాక్టరువచ్చి — 'మతి చలించింది. విశాఖపట్టణం తీసుక వెళ్లండి' అన్నాడు.

సుందరి వద్దన్నా ఇంటిదగ్గర వుంచడంకన్నా ఆసుపత్రిలో మంచిదని — నీ మంచికే, అతడికి నయమవుతుందంటూ విశాఖపట్టణం తీసుకవెళ్ళారు

కొంతకాలానికి బలమైతే పట్టిందిగాని మనిషిలో మార్పు అతి స్వల్పంగానే కనబడింది. సుందరి రెండు మూడు మార్లు చూడటానికి వెళ్ళి పిచ్చాసుపత్రిలో అతడిని చూసే విధానాలను చూస్తే ఇక వుంచలేక పోయింది

ఎవరు ఎన్ని చెబుతున్నా వినక సింద్రీకి చేరి ఉద్యోగ ప్రయత్నం చేసింది. ఆవిడకు తన పూర్వపుటుద్యోగం దొరికింది.

ధనంజయుడిని బాగుచేసుకో గలననే ధైర్యంతో ఆసుపత్రి నుండి విడిపించి సింద్రీకి బయలు దేరింది.

ఆఖరిసారి కూతురుకు చెబుదామని వివేకపతిగారు వచ్చారు

ధనంజయుడు ఎవరినీ గుర్తించేటట్లు లేడు. అతడిని చంటి పిల్లవానిని సాకినట్లు సాకాలి. ఈ భారమంతా సుందరిదే ఆవిడ ప్రక్కన ఒక్కరూ నిలబడతారని నమ్మకంలేదు. ఏ సమయానికి మొచ్చినా తనకుతానే ఆదుకోవాలి.

"నిండుగా ఇరవై అయిదేళ్ళు నిండ లేదు——ఎందుకమ్మా నీకీ బాధలు. ఈ లోకంలో ఇంకా నువ్వు అనుభవించాల్సింది చాలా వుంది కదమ్మా"—అన్నారు కంఠాన్ని కన్నీళ్ళతో తడిపుకొని.

ఇక ఏమీ వినలేనట్లు ముఖం ప్రక్కకు త్రిప్పుకొని — శూన్యంలోకి చూసే పసి పిల్లవానిలా చూస్తున్న భర్తను చూసుకుంటూ— "ఇది నావిధి నాన్నా! నేను జీవించేది వారికొరకు. వారికి సేవ చేయనివ్వండి. తిరిగి వారు యధాస్థితికి వస్తారా — సరే. నా అదృష్టమనుకుంటాను." అన్నది సుందరి.

కన్నీటి వెల్లువ ఆమె చెక్కిళ్ళపై దొర్లుతున్నాయి—.

* * *

రైలు కదిలింది — కన్నీళ్లు తుడుచుకుంటున్న కొడుకు భుజం తట్టి వివేకపతిగారు అటుచూస్తూ వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ— "దాని ధర్మం అది నిర్వర్తిస్తానంటుంది. అలా ఎందుకు జరగాలి దాని జీవితంలో అంటే — దాని కర్మ. పూర్వజన్మలో ఏం చేసుకుందో ఏమో" అన్నారు. ★